# ఐదేళ్లలో రూ.1,800 కోట్ల నిధులు

- సీఎం కేసీఆర్ సహకారంతోనే ఎన్నడూ లేనంత అభివృద్ధి
- బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గిరిజన గ్రామాలకు కొత్తరూపు
- ప్రగతి కొనసాగాలంటే మరోమారు బీఆర్ఎస్ సర్కారు రావాలి
- బయ్యారం ప్రచారంలో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ



గురిమళ్లలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

బయ్యారం, నవంబర్ 8: గడిచిన ఐదేళ్లలో రూ.1800 కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి వెచ్చించామని ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సహకారం వల్లనే గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధిని చేయగలిగామని అన్నారు. బయ్యారం మండలంలో బుధవారం పర్యటించిన ఆమె.. గురిమళ్ల, గౌరారం, ఉప్పలపాడు, నర్సాతండా, బాల్యతండా, ఇర్సులాపురం, చర్లపల్లి గ్రామాల్లో మహబూబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందుతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత కొన్నేళ్ల వరకూ ఇల్లెందు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని గుర్తుచేశారు. తెలంగాణ సిద్ధించి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే గిరిజన తండాలు పంచాయతీలుగా రూపుదిద్దుకున్నాయని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఇల్లెందు నియోజకవర్గంలో తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ప్రగతి కొనసాగాలంటే మరోమారు బీఆర్ఎస్ సర్కారు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వాన్ని దింపుతామంటున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలని కోరారు . ఇల్లెందులో ఓట్లు అడిగే హక్కు తనకే ఉందని తెలిపారు.

**బీఆర్ఎస్‌లోకి 65 కుటుంబాలు..**

బయ్యారం మండలం గురిమళ్ల గ్రామానికి చెందిన 35 కుటుంబాలవారు, ఇర్సులాపురానికి చెందిన 30 కుటుంబాల వారు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తున్న సందర్భంగా వారంతా ఆమె సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తాతా గణేశ్, గంగుల సత్యనారాయణ, కొండ్రెడ్డి సోమిరెడ్డి, వజ్జా భద్రయ్య, జరుపుల కవిత, తాటి వెంకన్న, వాంగుడోత్ జగన్, యాదనాల మహేశ్వరి, ఏనుగుల ఐలయ్య, బానోత్ మురళీకృష్ణ, బానోత్ శ్రీను, జరుపుల శ్రీను, బాలోతి లక్ష్మణ్, నిమ్మల రామారావు, తేజావత్ మల్సూర్, భూక్యా రవి, వజ్జ నరసింహారావు, ఇస్లావత్ ఈరన్న, ధరావత్ శివాజీ, దేవి వెంకన్న, మీసాల వెంకటయ్య, వార్రె యాకుబ్ పాషా, దేవన బోయిన శ్రీను, నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



హరిప్రియకు బొట్టుపెట్టి ఆశీర్వదిస్తున్న మహిళలు,



ప్రచారంలో నృత్యాలు చేస్తున్న మహిళా కార్యకర్తలు, గ్రామస్తులు

## ఇల్లెందులో మూడు నామినేషన్లు దాఖలు

ఇల్లెందు, నవంబర్ 8: ఇల్లెందు నియోజకవర్గ శాసనసభ ఎన్నికకు బుధవారం మూడు నామినేషన్‌లు దాఖలయ్యాయని ఆర్వో జే కాశయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెంకట ప్రవీణ్‌నాయక్, స్వతంత్ర అభ్యర్థులుగా గుమ్మడి అనురాధ, బానోత్ మోహన్‌జీ నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు. ఇప్పటి వరకు మొత్తం 15 నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్వో తెలిపారు.

## నేడు బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి హరిప్రియా నాయక్ నామినేషన్



మాట్లాడుతున్న మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక

ఇల్లెందు రూరల్, నవంబర్ 8: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గురువారం నామినేషన్ వేస్తారని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక అన్నారు. బుధవారం సుభాశ్‌నగర్ బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గురువారం ఉదయం 10 గంటలకు కరెంట్ ఆఫీస్ నుంచి గోవింద్ సెంటర్ వరకు నియోజకవర్గం నలుమూలల నుంచి సుమారు 5 వేల మంది నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్త, అభిమానులతో ప్రదర్శన నిర్వహిస్తారని పేర్కొన్నరు. ఇల్లెందులో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ ఘన విజయం సాధించి అత్యధిక మెజార్టీ కైవసం చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమానికి ఇల్లెందు, కొత్తగూడెం ఎన్నికల ఇన్‌చార్జి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరవుతారన్నారు. నామినేషన్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు బానోత్ రమేశ్, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, సర్పంచులు వల్లాల మంగమ్మ, మంకిడి కృష్ణ, చీమల వెంకటేశ్వర్లు, తాటి మౌనిక, నాయకులు కమల, కవిత, బింగి వెంకన్న, లష్కర్, బండారి వెంకన్న, మల్సూర్, ప్రేమ్, గుడిపల్లి సుధాకర్, ప్రవీణ్, పవన్, వెంకన్న, గుడిపల్లి సురేశ్, గుగులోత్ సురేశ్, కిరణ్ పాల్గొన్నారు.

**నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి**

టేకులపల్లి, నవంబర్ 8: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గురువారం ఉదయం 10 గంటలకు ఇల్లెందు ఆర్వో కార్యాలయంలో నామినేషన్ వేస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బాలు నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరుకావానలి కోరారు.

## రామానుజాచార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ఠ

టేకులపల్లి, నవంబర్ 8: స్థానిక కోదండ రామాలయంలో రామానుజచార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు రెండో రోజులుగా నిర్వహిస్తున్నారు. రామానుజచార్యుల దివ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా బుధవారం రెండోవ రోజు యజ్ఞశాలలో యజ్ఞ యాగాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచులు బోడ నిరోష, బోడ సరిత, ఏపీలోని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరరెడ్డి సతీమణి కుడితి కల్యాణి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం జరిగే విగ్రహ ప్రతిష్ఠకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుడిపూడి మోహన్‌రావు, సత్యనారాయణ, బోడ మంగీలాల్, ఇస్లావత్ మంగ్యానాయక్, నరేశ్, శంకర్ పాల్గొన్నారు.

## రేపు ఎల్బీ కాలేజీలో జాబ్ మేళా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 8: ఈ నెల 10న ఎల్‌బీ కాలేజీలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. వరంగల్‌కు చెందిన జెన్‌ప్యాక్ట్ కంపెనీలో ప్రాసెస్ అసోసియేట్, అకౌంట్స్ పేయబుల్ విభాగాల్లో బీటెక్, బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీఏ, ఎంకాం, ఎంబీఏ కోర్సులు పూర్తిచేసిన వారు అర్హులన్నారు. ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు.

## రూ.73 వేల నగదు సీజ్

భద్రాచలం, నవంబర్ 8: భద్రాచలంలోని కూనవరం రోడ్డులోని సీఆర్పీఎఫ్ క్యాంప్ వద్ద బుధవారం పోలీసులు ఎన్నికల విధుల్లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించారు. అటుగా వస్తున్న ఓ వ్యక్తిని సోదా చేసి రూ.73వేల నగదు గుర్తించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీఐ నాగరాజ్‌రెడ్డి నగదును సీజ్ చేశారు

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ ఇమ్మాన్యుయేల్

ఇల్లెందు/ఇల్లెందు రూరల్, నవంబర్ 8: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నోడల్ అధికారి, స్వీప్ అవేర్‌నెస్ ప్రోగ్రాం అధికారి ఇమ్మాన్యుయేల్ అన్నారు. బుధవారం స్వీప్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గోవింద్‌సెంటర్ నుంచి పాతబస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు ఆలోచించే విధంగా కళాజాత బృందం పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల భవిష్యత్ ఓటర్ల చేతిలో ఉన్నదన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. ఎన్నికల ప్రక్రియ ద్వారా తమ నాయకులను ఓటుతో ఎన్నుకునే విధానం ఓటరు చేతిలోనే ఉందన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలన్నారు. అనంతరం నిర్భయంగా ఎవరి బలవంతం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి జే కాశయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బాలరాజు, ఏపీఎం దుర్గారావు, మెప్మా, ఆశ కార్యకర్తలు, ప్రిన్సిపాల్ పోలారపు పద్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టీ రాజు, వైస్‌ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అకాడమిక్ కోఆర్డినేటర్ జీ శేఖర్, కిరణ్‌కుమార్, బీ చెంచురత్నయ్య, బీ సరిత, ఎస్ సురేందర్, ఎస్ ఈశ్వర్, కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సురేశ్‌కు బీఆర్ఎస్ నాయకుల నివాళి



సురేశ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇల్లెందు రూరల్, నవంబర్ 8: పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్ సోదరుడు బీఆర్ఎస్ నాయకుడు శీలం సురేశ్ దశ దిన కర్మకు జడ్పీటీసీ ఉమాదేవి, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక హాజరై సురేశ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. బుధవారం మృతుడి స్వగృహానికి విచ్చేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో సర్పంచ్ వల్లాల మంగమ్మ, మండల ఉపాధ్యక్షుడు బానోత్ రమేశ్, వైస్ ఎంపీపీ దాస్యంప్రమోద్, నాయకులు హరిసింగ్‌నాయక్, కవిత, బండారి వెంకన్న, లష్కర్, మల్సూర్, కోఆప్షన్ సభ్యుడు ఘాజీ ఉన్నారు.

# హరిప్రియ నామినేషన్‌కు తరలిరావాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతరావు

కారేపల్లి, నవంబర్ 8: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బానోత్ హరిప్రియానాయక్ గురువారం నామినేషన్ వేయనున్నట్లు కామేపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు తెలిపారు. కారేపల్లిలోని ఎన్నికల క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మండలం నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మోటార్ సైకిళ్లతో ర్యాలీగా ఇల్లెందుకు చేరుకోవాలన్నారు. నాలుగున్నరేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి హరిప్రియ ఎంతో కృషి చేశారని ఆమెను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమావేశంలో ఆంతోటి అచ్చయ్య, మూడు కృష్ణప్రసాద్, సామా మోహన్‌రెడ్డి, వడియాల కృష్ణారెడ్డి, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, జర్పుల భగవాన్ నాయక్, భట్టు శంకర్, మూడు శ్రీను, తూము బాబు, యడ్లపల్లి శేషగిరిరావు, కొత్తగట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు.